

నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

03 మంగళవారం నవంబర్ 2026 పేజీలు: 3

రైతులు పండించిన పంటకి రేటు నిర్ణయించే హక్కు రైతుకే ఉండే చట్టం కావాలి

బెల్లంకొండ సత్యనారాయణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి



కోదాడ - నవంబర్ 2 (సత్యనిష్ఠ) కోదాడ నియోజకవర్గం రైతులు పండించిన పంటకి రేటు నిర్ణయించే హక్కు చట్టం కేంద్ర ప్రభుత్వం తీసుకు రావాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ కేంద్ర ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈనెల 15వ తారీకు నుండి 18 వ తారీకు వరకు పోరుగడ్డ నల్లగొండలో జరిగే అఖిలభారత కిసాన్ మహాసభల ప్రచారంలో భాగంగా నడిగూడెం మండలం లోని రామాపురం, ఈకే పేట, తెల్లబెల్లి గ్రామాలలో ప్రచారంలో భాగంగా పాల్గొన్నారు రైతులతో బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ వ్యాపారస్తులు ఎరువులు పురుగు మందుల రేట్లు నిర్ణయించి రైతులకు అమ్ముతున్నట్లు గానే రైతులు పండించే ప్రతి పంటకి రేటు నిర్ణయించే హక్కు రైతుకు ఉండాలని కేంద్ర ప్రభుత్వం చట్టం తీసుకు రావాలని ఆయా గ్రామాల రైతుల సమావేశంలో ఆయన అన్నారు. యాపుల పేరుతో రైతులను వ్యవసాయానికి దూరం చేసే యూరియా యాప్ లాంటి యాప్ ని రద్దు చేయాలని అన్నారు. 55 సంవత్సరాలు నిండిన రైతు దంపతులకి 10000 రూపాయల పింఛన్ ఇవ్వాలని, రైతు బంధు నిధులు విడుదల చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, రైతు సంఘం సీనియర్ నాయకులు ఏనుగుల వీరాంజనేయులు, మోహన్ రావు ,సైదులు, సత్యం, మాతంగి వీరయ్య, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

తుఫాను నేపథ్యంలో రహదారి భద్రతపై ఎంవీఐ జిలానీ సూచనలు



కోదాడ, నవంబర్ 3 (సత్యనిష్ఠ స్టేట్ బ్యూరో-గౌస్): తుఫాను నేపథ్యంలో భారీ వర్షాలు, రహదారులపై నీరు నిలిచే అవకాశం ఉన్నందున కోదాడ, హుజూర్‌నగర్ ప్రాంతాల ప్రజలు, డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని ఎంవీఐ షేక్ జిలానీ సూచించారు.లారీ అసోసియేషన్లు, ట్రాన్స్‌పోర్టర్లు, మోటార్ క్యాబ్, ఆటో యూనియన్లు, పాఠశాల బస్సు యజమానులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.అత్యవసరం కాని ప్రయాణాలు వాయిదా వేయడం, తక్కువ వేగంతో నడపడం, హెడ్‌లైట్లు వాడడం, బ్రేకులు, టైర్లు, వైపర్లు తనిఖీ చేయడం, వరద రహదారులపై వాహనాలు నడపకపోవడం, జిల్లా యంత్రాంగం సూచనలు పాటించాలని సూచించారు.

కాంగ్రెసు పక్షానికి భారీ ఎదురుదెబ్బ

ఉపసర్పంచి, విభాగ సభ్యులు భారత రాష్ట్ర సమితిలో చేరిక



పి.ఏ.పల్లి, నవంబరు 2 (సత్యనిష్ఠ): పెద్ద అడిశర్లపల్లి మండలం నక్కలపెంట తండాకు చెందిన ఉపసర్పంచి, విభాగ సభ్యులతో పాటు పలువురు కాంగ్రెసు పక్షం నుంచి భారత రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షులు మరియు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్ గారి సమక్షంలో పక్షంలో చేరారు.ఈ సందర్భంగా రవీంద్ర కుమార్ గారు పక్ష కండువాలు కప్పి వారిని సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కాంగ్రెసు పక్షం ప్రజలకు మాయమాటలు, నెరవేర్చలేని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండేండ్లు అవుతున్నప్పటికీ, ప్రజలకు ఇచ్చిన హామీలను ఇప్పటివరకు పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మండల భారత రాష్ట్ర సమితి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

దళిత బంధు లబ్ధిదారులకు సత్వర న్యాయం చేయాలి

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం నాయకులు



నల్గొండ, నవంబర్ 3 - సత్యనిష్ఠ ప్రతినిధి: ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ ఆధ్వర్యంలో నేడు నల్గొండ జిల్లా కలెక్టర్ గారికి గ్రీవెన్స్ డే సందర్భంగా వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వంలో అర్హులైన వెయ్యి మంది నల్గొండ నియోజకవర్గ దళిత కుటుంబాలకు సత్వర న్యాయం చేయాలని, ప్రభుత్వంతో చర్చించి పది లక్షల రూపాయల చొప్పున దళిత కుటుంబాల అకౌంట్లలో వేయాలని కోరారు. ఈ సందర్భంగా కట్టెల శివకుమార్ మాట్లాడుతూ 2023లో టీఆర్ఎస్ ప్రభుత్వం దళితుల ఆర్థికాభివృద్ధి కోసం దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టిందని, అప్పటి కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ గారు నల్గొండ నియోజకవర్గానికి చెందిన వెయ్యి మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్ చెక్కులు జారీ చేశారని, ఆ 30 కోట్ల రూపాయలు కలెక్టర్ అకౌంట్ లోనే ఉన్నా ఇంతవరకు లబ్ధిదారులకు అందకపోవడం బాధాకరమని అన్నారు. జిల్లాలో ఇతర నియోజకవర్గాల్లో కూడా 50 నుంచి 100 మందికి ప్రొసీడింగ్ చెక్కులు వచ్చి పూర్తి చెక్కులు అందలేదని, రాజ్యాంగబద్ధంగా ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్ ప్రకారంగా ఎస్డీఎఫ్, ఎస్సీ సబ్ ప్లాన్ నుంచి రావాల్సిన రుణాలను వెంటనే అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బండారు శంకర్, కందుల విజయ్ కుమార్, జానీమియా, ఈగల సూర్య, సురేందర్ నాయక్, గంట సుమంత్, పేర్ల మహేష్, సాల్మన్ రాజ్, తిన్నారా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ నిరసన

నాలుగవ రోజుకు చేరిన నిరసన కార్యక్రమం.



కోదాడ - నవంబర్ 2 (సత్యనిష్ఠ) మోడల్ స్కూల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) పిలుపు మేరకు చేపట్టిన నాలుగవ రోజు నిరసన కార్యక్రమాల్లో భాగంగా, కోదాడ నియోజకవర్గం లోని నడిగూడెం మండల కేంద్రంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కార్యాలయంలో మరియు మండల రెవెన్యూ అధికారి (తహసీల్దార్) కార్యాలయంలో సంబంధిత అధికారులకు వినతిపత్రాలు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా న్యాయమైన కోరికలను లిఖిత పూర్వకంగా మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తగిన సిఫారసులు చేయ వలసిందిగా అధికారులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా, నడిగూడెం మండలం, కరివిరాల తెలంగాణ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలియజేశారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు ఐక్యంగా పోరాడుతామన్నారు.

మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవం



కోదాడ /నడిగూడెం నవంబర్ 2 (న్యూస్): మండల పరిధిలోని వల్లాపురం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సొసైటీ అధ్యక్షులుగా సారగండ్ల వెంకటరాములు ఉపాధ్యక్షులు సారగండ్ల కోటయ్య ప్రధాన కార్యదర్శిగా ఈర్ల వెంకటేశ్వర్లు కోశాధికారిగా గుంటి వెంకటేశ్వర్లు కార్యవర్గ సభ్యులుగా ఈర్ల వీరబాబు పిట్టల నాగమణి సారగాండ్ల చినరాములు కాకి సీతమ్మ కొప్పెర రాములు వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు వెంకట్రాములు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి, మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేస్తానని మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన సభ్యులకు అందేలా పనిచేస్తానని అన్నారు. నా ఈ ఎన్నికకు సహకరించిన సంఘ సభ్యులకు పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

నేను మనిషిని.... మోసపోయి గోసపడిన వాడిని.....



రేపటి పొద్దుకు ఎదురు చూసే ఆశా జీవిని....నా వంచితనాన్ని బలహీనతని తెలిసినా,
అందరు అలుసుగా తీసుకున్నా,
నేనెప్పుడూ చిన్నబోలేదు,
చిరునవ్వుతోనే బ్రతుకుతున్నా....నన్ను నమ్మిన వాళ్లకు అండగా ఉన్నా,
నేను నమ్మిన వాళ్ళు నన్ను నట్టేట ముంచినా,
నేను ఏనాడు ఎవ్వరిని నిందించలే,
నాకు నేనుగా కుమిలిపోయానే తప్ప....నడిచే దారిలో ముళ్ల కంప ఉంటుందని తెలిసినా,
నవ్వుతూ అడుగులు ముందుకు వేస్తున్నానే తప్ప,
ఆ బాధను బయటికి చెప్పుకోక,
దిగమింగుకొని ధైర్యంగా నిలబడుతున్నా,
రేపటి రోజు నాదేనని....నాలోని బాధను బలవంతంగా దాచుకుంటూ,
నా కన్నీటి చుక్కలతో అక్షరాలు రాసుకుంటూ,
నా గుండె గాయాలని కవితలుగా మలచుకుంటూ,
బతుకు పుస్తకంలో ముద్రించుకుంటున్నా....

– షేక్ అజరుద్దీన్, హుజూర్నగర్ ఆర్.సి, సత్యనిష్ఠ (సీనియర్ రిపోర్టర్)

12వ బెటాలియన్‌లో యువ ఆపద మిత్ర శిక్షణ ముగింపు

నల్లగొండ, నవంబర్ 2 (సత్యనిష్ఠ): అన్నేపర్తి 12వ బెటాలియన్‌లో కమాండెంట్ బి. రామకృష్ణ ఆధ్వర్యంలో యువ ఆపద మిత్ర రెండవ విడత శిక్షణ ముగింపు కార్యక్రమం జరిగింది. నల్గొండ, భువనగిరి ప్రాంతాలకు చెందిన 60 మంది (42 మహిళలు, 18 పురుషులు) వారం రోజులు రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం నుండి విపత్తుల నిర్వహణ, ప్రథమ చికిత్స, గుండె పునరుజ్జీవన ప్రక్రియ పై శిక్షణ పొందారు.ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ జె. శ్రీనివాసరావు పాల్గొని అభినందించారు.ఈ కార్యక్రమంలో అదనపు కమాండెంట్ ఆర్ నాగేశ్వరరావు, సహాయ కమాండెంట్లు నర్సింగ్ వెంకన్న, కె మహేందర్, దేవేందర్, వైద్యురాలు షర్మిలా దేవి, నితిన్ గౌతమ్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



ఖేలో ఇండియా అండర్-18 ఫుట్‌బాల్ సెలక్షన్స్

- రాష్ట్రస్థాయి క్యాంప్ నల్గొండకు కేటాయించాలని విజ్ఞప్తి





నల్లగొండ, నవంబర్ 2 (సత్యనిష్ఠ): హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరుగుతున్న ఖేలో ఇండియా అండర్-18 బాలికల ఫుట్‌బాల్ ఎంపికల సందర్భంగా తెలంగాణ ఫుట్‌బాల్ సంఘం అధ్యక్షుడు డా. రఫత్ అలీ, ప్రధాన కార్యదర్శి జి.పి. ఫల్గుణ, కోశాధికారి గణపతిలను ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు మర్యాదపూర్వకంగా కలిశారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలో బాలికలు ఫుట్‌బాల్‌లో అద్భుతంగా రాణిస్తున్నారని, బాలికల రాష్ట్రస్థాయి శిక్షణ శిబిరాన్ని నల్గొండ జిల్లాలో నిర్వహిస్తే జిల్లాలో ఫుట్‌బాల్‌కు మరింత ఆదరణ లభిస్తుందని ఆయన విజ్ఞప్తి చేశారు.

కుర్మేడులో కనకదుర్గ రియల్ ఎస్టేట్ కార్యాలయ ప్రారంభం:పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



చింతపల్లి, నవంబర్ 2 (సత్యనిష్ఠ): కుర్మేడు గ్రామంలో మాజీ ఎంపీటీసీ శ్రీశైలం గౌడ్ ఏర్పాటు చేసిన కనకదుర్గ రియల్ ఎస్టేట్ కార్యాలయ ప్రారంభోత్సవంలో మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి కార్యాలయాల ఏర్పాటు అభినందనీయమని, సంస్థ మంచి పేరు తెచ్చుకొని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

శ్రీనివాస్ నగర్‌లో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీకి పకడ్బందీ ఏర్పాట్లు:ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, నవంబర్ 2 (సత్యనిష్ఠ): శ్రీనివాస్ నగర్‌లో నూతనంగా నిర్మించిన 2బీహెచ్‌కే ఇందిరమ్మ ఇళ్లను ఈ నెల 6న రాష్ట్ర మంత్రులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పంపిణీ చేయనున్న నేపథ్యంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, మంత్రులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా సభా ప్రాంగణం, వేదిక ఏర్పాటు, పార్కింగ్, తాగునీరు, విద్యుత్, భద్రత, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, పంపిణీ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరిగేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా కృషి చేస్తోందని, పంపిణీ పండుగ వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, ఎంఆర్వోలు, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



గాలి వానలకు దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

- **నష్టపోయిన రైతులకు తగిన పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం**

సత్యనిష్ఠ,దామరచర్ల, నవంబర్ 2: మండలంలోని బెట్టే తండా, రాళ్లవాగు తండా గ్రామాల్లో ఇటీవల వీచిన ఈదురుగాలులు కురిసిన వర్షాలకు నేలకొరిగిన వరి పంటలను ఈరోజు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి – సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి దెబ్బతిన్న వరి పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పంట నష్టానికి సంబంధించిన వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. అకాల గాలివానల కారణంగా పంట దెబ్బతిని తీవ్రంగా నష్టపోయిన రైతులకు అండగా



ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం సంబంధిత వ్యవసాయ, రెవెన్యూ శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి గాలివానల కారణంగా జరిగిన పంట నష్టాన్ని వెంటనే క్షేత్రస్థాయిలో అంచనా వేసి నష్ట వివరాలతో నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు.

నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా ప్రభుత్వ నిబంధనల ప్రకారం తగిన పరిహారం అందించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అండగా ఉంటుందని, పంట నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

సూర్యాపేట, నవంబర్ 2 (సత్యనిష్ఠ స్టేట్ బ్యూరో-గౌస్): పాత ఎస్పీ కార్యాలయంలో ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ నరసింహ స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు.కలెక్టర్ మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో, ఎస్పీ ప్రత్యేక ప్రణాళికతో సూర్యాపేటలో 200, కోదాడలో 200 మందికి ఉచిత శిక్షణ, వసతి కల్పిస్తున్నామని, ప్రతి సబ్జెక్టును మూడు సార్లు రివిజన్ చేయాలని, గత ప్రశ్నపత్రాలను అధ్యయనం చేయాలని సూచించారు.ఎస్పీ నరసింహ మాట్లాడుతూ 1,400 మంది హాజరైన ఎంపిక పరీక్షలో ప్రతిభ ఆధారంగా 400 మందిని ఎంపిక చేశామని, నిష్ణాతులైన అధ్యాపకులు, పోలీసు సిబ్బందితో బోధన, ఫిజికల్ శిక్షణ అందిస్తున్నామని తెలిపారు.



కార్యక్రమంలో శిక్షణ డిప్యూటీ కలెక్టర్లు అనూష, రవితేజ, సూర్యాపేట డివిజన్ డీఎస్పీ ప్రసన్నకుమార్, ఆర్మూడ్ డీఎస్పీ నరసింహ చారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు ప్రవీణ్ కుమార్, జానయ్య, ఆర్ఎస్ఐలు సురేష్, సాయిరాం, అధ్యాపక బృందం, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి పథకానికి అవసరమైన ధృవీకరణ పత్రాలు అందజేత

సత్యనిష్ఠ,మిర్యాలగూడ, నవంబర్ 2 : పట్టణంలోని 6వ వార్డు ఇందిరమ్మ కాలనీకి చెందిన గుడుగుంట్ల మధు మానస లకు కళ్యాణ లక్ష్మి పథకం దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన ఇద్దరికి కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రాలు అవసరం కాగా, వారు ఇందిరమ్మ కాలనీ మన రాంబాబు సంప్రదించారు. దీంతో స్పందించిన రాంబాబు సంబంధిత ధృవీకరణ పత్రాలను మీ సేవ కేంద్రం ద్వారా



ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయించి, సంబంధిత అధికారులచే ధృవీకరింపజేసి, సర్టిఫికెట్లను వారి ఇంటి వద్దకే వెళ్లి అందజేశారు. ప్రజలకు అవసరమైన సమయంలో అండగా ఉంటూ, ప్రభుత్వ పథకాల లబ్ధి పొందేందుకు తన వంతు సహకారం అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నమన్నారు.

రైతు బజార్లలో సన్నబియ్యం విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

- **నల్లగొండ జిల్లా పాలనాధికారికి వినియోగదారుల సంఘం వినతి**



నల్లగొండ, నవంబరు 2 (సత్యనిష్ఠ): తెలంగాణలో ఎల్ నినో ప్రభావంతో కరవు పరిస్థితులు ఏర్పడిన నేపథ్యంలో కొందరు అక్రమ వ్యాపారులు సన్నరకం బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేసి కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని, ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో కిలో రూ. 70 నుంచి రూ. 80 వరకు విక్రయిస్తున్నారని, రానున్న రోజుల్లో రూ. 100 నుంచి రూ. 150 వరకు పెరిగే అవకాశం ఉందని వినియోగదారుల సంఘం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు క్యాట్కో రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు నల్లగొండ జిల్లా వినియోగదారుల సంఘాల సమన్వయ కమిటీ జిల్లా పాలనాధికారికి వినతిపత్రం సమర్పించింది.ప్రతిపాదనలు:జిల్లా పాలనాధికారి ఆధ్వర్యంలో ధరల నియంత్రణ సంఘం, ఆహార సలహా సంఘాల ఏర్పాటునల్లబజారు నియంత్రణకు ప్రతి 3 నెలలకోసారి సమీక్ష సమావేశంజిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలు, నగర పంచాయతీ, పురపాలక సంఘం, నగర పాలక సంస్థ పరిధిలోని రైతు బజార్లలో సన్నబియ్యం ప్రత్యేక విక్రయ కేంద్రాల ఏర్పాటుప్రతి ఆధార్ కార్డుపై 10 కిలోల వరకు కిలో రూ. 38 చొప్పున విక్రయించాలిప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

వేముల ఏడుకొండల మృతదేహానికి నివాళులు

- **మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు..**



సత్యనిష్ఠ,మిర్యాలగూడ, నవంబర్ 2: పట్టణంలోని 18వ వార్డు సుందర్ నగర్‌కు చెందిన వేముల ఏడుకొండలు (43) నిన్న రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు వేముల ఏడుకొండల పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ది శ్రీనివాస్ గౌడ్, వల్లంపట్ల వినోద్, దుర్గారావు, లాలయ్య, కొండల్, సుధాకర్, గుంజ కొండల్, వెంకన్న, రాములు, పిచ్చయ్య, సతీష్, శివకుమార్, సైదులు, సైదులు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.